క్రీడాకారులను అభినందించిన పీవో

క్రీడాకారులను అభినందిస్తున్న పీవో రాహుల్

భద్రాచలం, నవంబర్ 5: భద్రాచలం ప్రభుత్వ కళాశాల, పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులు మడకం శ్రీవిద్య 800 మీటర్లు లాంగ్‌జంప్, ఎస్‌కే అమ్రీన్ షాట్‌పుట్, బీ పృథ్విక 600 మీటర్ల లాంగ్‌జంప్‌లో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచారు. మంగళవారం ఐటీడీఏ పీవో రాహుల్ తన చాంబర్‌లో క్రీడాకారులను అభినందించి సత్కరించారు. వీరు ఒడిస్సా రాష్ట్రం భువనేశ్వర్‌లో డిసెంబర్‌లో జరిగే జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. క్రీడాకారులకు ఐటీడీఏ తరపున అన్ని సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో కోచ్ గిరిప్రసాద్, పూనెం కృష్ణ, ముర్ల రమేశ్‌రెడ్డి, పాయం రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి

మాట్లాడుతున్న గుమ్మడి నర్సయ్య

ఇల్లెందు, నవంబర్ 5: సమానత్వ సమాజం స్థాపన కోసం పోరాడుతూ అమరవీరుల ప్రాణత్యాగాలు వెలకట్టలేనివని, వారి మరణించినప్పటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా జీవించే ఉంటారని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య అన్నారు. మంగళవారం పీడీఎస్‌యూ ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇల్లెందు పట్టణంలో పీడీఎస్‌యూ నిర్మాత జంపాల చంద్రశేఖర్ ప్రసాద్(జేసీఎస్), విప్లవ ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ నీలం రామచంద్రయ్య స్మారక సభలో ఆయన మాట్లాడారు.

అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం

చంద్రుగొండ, నవంబర్ 5: అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దామని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు ఎస్‌కే ఉమ్మర్ పిలుపునిచ్చారు. మంగళవారం గుర్రంగూడెం గ్రామంలో అమరవీరుల సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు.

అశ్వారావుపేట, నవంబర్ 5: పెట్టుబడిదారుల దోపిడీని ఓడించి సోషలిస్ట్ సమాజాన్ని సాధించుకోవడం ద్వారానే అమరవీరులకు అసలైన నివాళి అని సీపీఐ ఎంఎల్-మాస్‌లైన్ (ప్రజాపంథా) డివిజన్ గోకినపల్లి ప్రభాకర్, జిల్లా నాయకుడు కంగాల కల్లయ్య స్పష్టం చేశారు. మండలంలోని కావడిగుండ్ల గ్రామంలో మంగళవారం జరిగిన అమరవీరుల సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు. బాడిస లక్ష్మణరావు, కంగాల భూలక్ష్మి, గొంది లక్ష్మణరావు, వాసం పోతురాజు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన కొత్వాల

పాల్వంచ, నవంబర్ 5 : పాల్వంచ మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సుజాతను డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందించి స్వాగతం పలికారు. ఆయన వెంట యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, బద్ది కిషోర్, కాల్వ భాస్కర్‌రావు, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, కనగాల నారాయణరావు, బాలినేని నాగేశ్వరరావు, చింతా నాగరాజు, వై.వెంకటేశ్వర్లు, చాంద్ పాషా, దారా చిరంజీవి, కాపర్తి వెంకటాచారి పాల్గొన్నారు.

పెన్షన్‌దారులకు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు జారీ

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 5 : జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని హెడ్ పోస్టాఫీస్‌లో పెన్షన్‌దారులకు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు జారీ చేస్తున్నట్లు , ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నామని కొత్తగూడెం హెడ్ పోస్టుమాస్టర్ సంతోష్‌కుమార్ తెలిపారు. ఏటా పెన్షన్‌దారులు ప్రభుత్వానికి డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాల్సి ఉంటుందని, రూ.70 నామమాత్రపు ఫీజుతో పోస్టాఫీసుల్లో సర్టిఫికెట్లు పొందే అవకాశం ఉందని, సర్టిఫికెట్ల జారీకి ప్రత్యేక క్యాంపును కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 8న కొత్తగూడెం హెడ్ పోస్టాఫీస్‌లో క్యాంపు ఉంటుందని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల పెన్షన్‌దారులు ఈపీ 95 పెన్షనర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విధి నిర్వహణలో మంచిపేరు పొందాలి

పాల్వంచ రూరల్, నవంబర్ 5 : ప్రజలతో సత్సంబంధాలు ఏర్పర్చుకొని, శాంతిభద్రతలను కాపాడే విషయంలో పోలీసులు విధులు నిర్వహిస్తూ ప్రజల్లో మంచిపేరు సంపాదించాలని రూరల్ ఎస్సై సురేష్ అన్నారు. విధి నిర్వహణలో 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఆరుగురు కానిస్టేబుల్స్‌ని స్టేషన్‌లో మంగళవారం ఆయన అభినందించారు. తేజావత్ నాగేశ్వరావు, దుబ్బ ప్రసాదరావు, విజయకుమార్, మోహన్‌బాబు, బి.ప్రసాద్, అజ్మీరా మోహన్ 2009 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుళ్లు వివిధ పోలీస్‌స్టేషన్లలో విధులు నిర్వర్తిస్తున్నారు. పోలీస్ వృత్తికి మరింత వన్నె తేవాలని సూచించారు.

శిక్షణ ద్వారా జీవనోపాధి పెంచుకోవాలి

కలెక్టర్ జితేశ్ వి పాటిల్

టైలరింగ్‌లో శిక్షణ పొందుతున్న వారితో మాట్లాడుతున్న కలెక్టర్, పీవోలు

భద్రాచలం, నవంబర్ 5: నిరుద్యోగ గిరిజన యువతులు స్వయం ఉపాధి కోసం అందిస్తున్న కుట్టు శిక్షణలో తర్ఫీదు పొంది జీవనోపాధి పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. మంగళవారం ఐటీడీఏ పీవో రాహుల్‌తో కలిసి వైటీసీలో ఎస్‌బీఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టుశిక్షణా కేంద్రాన్ని సందర్శించి గిరిజన యువతులతో మాట్లాడారు. అక్టోబర్ 26 నుంచి ఈనెల 26వ తేదీ వరకు ఉచిత శిక్షణను ఇస్తున్నామని శిక్షణా సమయంలో ఉచిత భోజన, వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ అనంతరం టూల్ కిట్‌తో పాటు ఆయా బ్యాంకు శాఖలకు ముద్ర లోన్ కోసం సిఫార్సు చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్‌రాజు, రీసెట్స్ శిక్షణా సంస్థ డైరెక్టర్ చంద్రశేఖర్ కోర్సు కోఆర్డినేటర్ వహీద్ పాషా, ట్రైనర్ విద్యావతి పాల్గొన్నారు.

రైతులకు ఉయోగపడే ప్రాజెక్టులు రూపొందించాలి

కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 5 : అన్నపురెడ్డిపల్లిలో ఈ నెల 18, 19, 20 తేదీల్లో జరిగే జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు సమాజానికి, రైతులకు ఉపయోగపడే ప్రాజెక్టులు రూపొందించేటట్లుగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. వైజ్ఞానిక ప్రదర్శనపై జిల్లాలోని సైన్స్ ఉపాధ్యాయులకు పాత కొత్తగూడెంలోని జిల్లా విద్యా శిక్షణ కేంద్రంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. వైజ్ఞానిక ప్రదర్శన కేవలం అలంకరణ కోసం కాకుండా దాని ద్వారా విద్యార్థులకు గుణాత్మకమైన వ్యవసాయ వేత్తలుగా, శాస్త్రవేత్తలుగా తయారయ్యేటట్లుగా ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించి మంచి ప్రాజెక్టులను రూపొందించాలని సూచించారు. కార్యక్రమంలో డీఈవో వెంకటేశ్వరచారి, జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజశేఖర్, జిల్లా సైన్స్ ఆఫీసర్ చలపతిరాజు, ఆర్‌పీలు సంపత్‌కుమార్, చంద్రశేఖర్‌తోపాటు జిల్లాలోని అన్ని పాఠశాలల నుంచి సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా నాగులచవితి వేడుకలు

దుమ్ముగూడెం: పూజలు చేస్తున్న భక్తులు

దమ్మపేట : పుట్ట వద్ద పూజలు చేస్తున్న భక్తులు

అశ్వారావుపేట టౌన్ : పూజ చేస్తున్న భక్తులు

పాల్వంచ : పుట్టలో పాలు పోస్తున్న మహిళలు

జూలూరుపాడు : పాలగుట్టపై పుట్టకు పాలు పోస్తున్న భక్తులు

నాగులచవితి, కార్తీకమాసం సందర్భంగా పాల్వంచ పట్టణంలోని వివిధ ఆలయాలు, శివాలయాలు మంగళవారం భక్తులతో కిటకిటలాడాయి. మహిళలు తెల్లవారుజాము నుంచే తలస్నానాలు ఆచరించి నాగేంద్రస్వామి పుట్టలో పాలు పోశారు. అనంతరం పరమశివుడ్ని దర్శించుకొని పూజలు చేశారు. ఆయా ఆలయాల ప్రాంగణాల్లో దీపాలంకరణలో కూడా మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. జూలూరుపాడు మండలంలోని పాపకొల్లు గ్రామంలో కాకతీయులకాలంనాటి ఉమాసోమలింగేశ్వస్వామి ఆలయం, కాకర్లలోని సంతాన వేణుగోపాలస్వామి, సుబ్రమణ్యంస్వామి, నాగేంద్రస్వామి ఆలయం జూలూరుపాడులోని వేణుగోపాలస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుట్టలో పాలు పోసి భక్తి ప్రపత్తులను చాటుకున్నారు.

– నమస్తే నెట్‌వర్క్

బీఎన్ఆర్‌కు ఉపాధ్యాయులు, విద్యార్థుల అభినందన

బూర్గంపహాడ్, నవంబర్ 5: గాడ్ సన్ హోలీ స్పిరిట్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్థాయిలో గౌరవ డాక్టరేట్‌ను సారపాకకు చెందిన బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత బీఎన్ఆర్ సోమవారం హైదరాబాద్‌లో అందుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం బీఎన్ఆర్ దంపతులను పాఠశాల, కళాశాల ఉపాధ్యాయ, అధ్యాపకులు, విద్యార్థులు శాలువా, పూలమాలలతో సత్కరించి అభినందించారు.

తాగునీరు వృథా..

వృథాగా పోతున్న తాగునీరు

చండ్రుగొండ, నవంబర్ 5: మండల కేంద్రంలోని శివారు త్రిమూర్తుల ఆలయం వద్ద జాతీయ రహదారి ప్రక్కన మిషన్ భగీరథ పైప్‌లైన్ వాటర్‌వాల్ లీకవ్వడంతో నీరు వృథాగా చెరువులోకి పోతున్నది. మంగళవారం ఉదయం నుంచి నీటి వాల్ లీకవ్వడంతో ఎత్తుగా ఎగసిపడి నీరు వృథాగా పోతున్నది. నీరు వృథాగా పోతున్నా.. కనీసం పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నీటి లీకేజిని అరికట్టి మరమ్మతులు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

చర్ల, నవంబరు 5: మండలంలోని చర్ల, దోసిళ్లపల్లి, ఉప్పరిగూడెం, కొయ్యూరు గ్రామాల్లో చర్ల సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని సొసైటీ కార్యదర్శి ఎస్‌డీ జిలానీ తెలిపారు. మంగళవారం వారు కొనుగోలు కేంద్రాలను సందర్శించి మాట్లాడారు. ప్రభుత్వం మద్దతు ధరతో పాటు సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తుందన్నారు.

పుట్ట వద్దకు వెళ్లనీయకుండా అడ్డుకున్న అటవీ అధికారి

పుట్ట వద్దకు వెళ్లనీయకుండా మహిళలతో వాగ్వాదానికి దిగిన ఫారెస్టు అధికారిణి

భద్రాచలం, నవంబర్ 5: నాగుల చవితి సందర్భంగా మంగళవారం పట్టణంలోని ఫారెస్టు కార్యాలయంలో ఉన్న పుట్టవద్దకు మహిళా భక్తులు పాలు పోసి పూజలు చేసేందుకు వెళ్తుండగా కార్యాలయంలో ఫారెస్టు డివిజన్ అధికారిణి సుజాత వెళ్లనీయకుండా అడ్డుకుని వాగ్వాదానికి దిగారు. ఈ ప్రాంతమంతా శుభ్రం చేశామని చెబుతూ భక్తులను అడ్డుకుని గేటుకు తాళాలు వేశారు. రెండు గంటల పాటు వారి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. చివరకు భక్తులు చేసేది లేక నిరాశతో వెనుదిరిగి వెళ్లిపోయారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

★I, **GANDI KOMARIAH** CHANGED MY NAME AS **GANDI KOMARAIAH** S/O, GANDI NARASAIAH R/O. QNO. NB-250, WRITER BASTHI, KOTHAGUDEM, BHADRADRI KOTHAGUDEM DISTRICT - 507101, TG.. KMM

PLOT FOR SALE

★గజం: 2,500/- నార్మెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజ్, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 7569587521.
NT-338783

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

బలహీన వర్గాల కోసం పోరాటాలు

మణుగూరు టౌన్, నవంబర్ 5: గిరిజన, పేద, బడుగు, బలహీన వర్గాల కోసం సీపీఐ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అయోధ్య అన్నారు. మంగళవారం మణుగూరు సీపీఐ కార్యాలయంలో కుటుంబరావు అధ్యక్షతన మణుగూరు మండల మహాసభలో ఆయన మాట్లాడారు. పినపాక నియోజకవర్గంలో ప్రజలు అంతా కలిసి మెలిసి అన్నదమ్ములాగా జీవిస్తున్నామని తెలిపారు.

బీఆర్ఎస్‌వీ విద్యార్థి సంఘ నాయకుని బహిష్కరణ

ములకలపల్లి, నవంబర్ 5: ములకలపల్లి మండల బీఆర్ఎస్‌వీ విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు గుంట్రు కృష్ణను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొన్నాళ్లుగా బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా సోషల్‌మీడియాలో పోస్టులు పెడుతూ, పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతుండడంతో మాజీ ఎమ్మెల్యే మెచ్చా ఆదేశాల మేరకు సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు.

రామాలయ నిర్మాణానికి వితరణ

అశ్వాపురం, నవంబర్ 5: మండల పరిధిలోని మొండికుంటలో నూతనంగా నిర్మాణమవుతున్న సీతారామచంద్రస్వామి ఆలయం(రామాలయం) నిర్మాణానికి హెవీ వాటర్‌ప్లాంట్‌లో టెక్నీషియన్‌గా పనిచేస్తున్న పాము శ్రీకాంత్ రూ.28,348 ఆలయ నిర్మాణ కమిటీ బాధ్యులకు వితరణగా అందజేశారు.

వివాహిత ఆత్మహత్య

అశ్వారావుపేట, నవంబర్ 5: కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని నారంవారిగూడెం పంచాయతీ మొద్దులగూడెం గ్రామానికి చెందిన మొడియం లక్ష్మి (29), భర్త వెంకటేశ్వరరావు మద్యానికి బానిసై రోజూ భౌతిక దాడికి పాల్పడుతున్నాడు. ఈ క్రమంలో సోమవారం ఇద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో మనస్తాపానికి గురైన లక్ష్మీ చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తల్లి కోర్సా చుక్కమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై యయాతి రాజు తెలిపారు.

బహిరంగ సభను జయప్రదం చేయాలి

టేకులపల్లి, నవంబర్ 5: ఈ నెల 8వ తేదీన కాచనపల్లిలో జరిగే అమరవీరుల వర్ధంతి బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకుడు ప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని పెట్రాంచెలక, తుమ్మలచెలక, బేతంపూడి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.

ఎస్టీ వర్గీకరణ జరపాలి

టేకులపల్లి, నవంబర్ 5: రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ వర్గీకరణ జరపాలని తుడుం దెబ్బ రాష్ట్ర కన్వీనర్ రమణాల లక్ష్మయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణంలో జరిగిన మండల మహాసభల్లో ఆయన మాట్లాడారు. ఆగస్టు ఒకటి 2024న సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్టీ వర్గీకరణ తీర్పును స్వాగతిస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఎస్టీ వర్గీకరణను జరపాలని డిమాండ్ చేశారు.

టీపీటీఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

ఆళ్ళపల్లి, నవంబర్ 5: ఆళ్ళపల్లి మండల టీపీటీఎఫ్ నూతన కమిటీని జిల్లా ఉపాధ్యక్షుడు జోగ రాంబాబు ఆధ్వర్యంలో మంగళవారం అనంతోగు ఆశ్రమ పాఠశాలలో ఎన్నుకున్నారు. నూతన మండల అధ్యక్ష, కార్యదర్శులు బానోత్ భోజ్య, ఈసం ముత్తయ్య మరో 14 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

బాధితులకు దుస్తులు పంపిణీ

దుమ్ముగూడెం, నవంబర్ 5: మండలంలోని పాత నారాయణరావుపేటలో కోరం ముత్తయ్య ఇల్లు ఇటీవల షార్ట్‌సర్క్యూట్‌తో దగ్ధమైంది. విషయం తెలుసుకున్న లార్డ్ జీసస్ గాస్పెల్ మినిస్ట్రీస్ రిజిస్టర్డ్ ఆర్గనైజేషన్ ఫౌండర్ డైరెక్టర్ జడ మాధవిలత, సెక్రటరీ జేవీజే ముఖర్జీలు బాధిత కుటుంబానికి మంగళవారం నిత్యావసర సరుకులు, దుస్తులు, బియ్యం అందజేశారు.

శైవక్షేత్రాల్లో కార్తీకమాస పూజలు

చర్ల, నవంబరు 5: కార్తీకమాసం సందర్భంగా మండలంలోని శైవక్షేత్రాల్లో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. మంగళవారం అయిల్‌బంక్ ఏరియాలోని అభయాంజనేయస్వామి ఆలయంలో భక్తులు పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

11న మణుగూరు ఐటీఐలో అప్రెంటీస్ మేళా

మణుగూరు టౌన్, నవంబర్ 5: ఈ నెల 11 తేదీన మణుగూరు ప్రభుత్వ ఐటీఐలో ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటీస్ మేళా నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ఐటీఐ జిల్లా కన్వీనర్ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్ తెలిపారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.. జిల్లా పరిధిలోని ఐటీఐ పూర్తి చేసుకున్న యువతీ యువకుల కోసం నిర్వహిస్తున్న అప్రెంటీస్ మేళాలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ అప్రంటీస్ మేళా కోసం హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ కంపెనీలు హాజరుకానున్నట్లు తెలిపారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని యాచకుడు మృతి

అశ్వాపురం, నవంబర్ 5: గుర్తు తెలియని వాహనం ఢీకొని యాచకుడు మృతిచెందిన ఘటన మండల కేంద్రంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని పెట్రోల్ బంకు వద్ద మణుగూరు-కొత్తగూడెం ప్రధాన రహదారిపై యాచకుడిని గుర్తుతెలియని వాహనం ఢీకొట్టగా మృతిచెందాడు. అయితే ఆ యాచకుడి ఎవరనేది తెలియలేదని, మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపర్చినట్లు పోలీసులు తెలిపారు. ఎస్సై 87126 82096కు ఫోన్ చేయాలని పోలీసులు తెలిపారు.

రైతునేస్తంలో పాల్గొన్న అధికారులు

మణుగూరు టౌన్, నవంబర్ 5: మణుగూరు గుట్టమల్లారం రైతు వేదికలో వ్యవసాయ అధికారులు రైతునేస్తం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. రైతులతో ఆన్‌లైన్‌లో ముఖాముఖిగా శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. రైతు నేస్తం కార్యక్రమంలో రైతులు , వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం, నవంబర్ 5: భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానంలో మంగళవారం సీతారాములకు అర్చకులు నిత్యకల్యాణం జరిపారు. తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య హోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. ఆంజనేయస్వామివారికి ఉదయం పంచామృతాభిషేకం చేసి తమలపాకులు, సింధూరంతో పూజలు చేశారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దంపతులకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన టూరిజం ఎస్ఈ

పనులను పరిశీలిస్తున్న ఎస్ఈ సరిత

పర్ణశాల, నవంబర్ 5: పుణ్యక్షేత్రమైన పర్ణశాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రసాద పథకం కింద కేటాయించిన రూ.5కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులను మంగళవారం టూరిజం శాఖ ఎస్ఈ సరిత పరిశీలించారు. పనుల్లో భాగంగా నారచీరెల ప్రాంతం వద్ద సీతవాగుపై ఫుట్ బ్రిడ్జి నిర్మాణ డిజైన్, యాత్రికుల కోసం బయో టాయిలెట్స్ నిర్మాణ స్థలాన్ని, కాటేజ్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఆమె వెంట టూరిజం డీఈ రామకృష్ణ, ఏఈ ప్రసాద్ ఉన్నారు.

ఫేక్ మెసేజ్‌లపై అప్రమత్తంగా ఉండాలి

మాట్లాడుతున్న ఇల్లెందు డీఎస్పీ చంద్రభాను

ఇల్లెందు, నవంబర్ 5: మొబైల్ ఫోన్లలో సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఫేక్ మెసేజ్‌లపై అప్రమత్తంగా ఉండాలని ఇల్లెందు డీఎస్పీ చంద్రభాను అన్నారు. మంగళవారం ఇల్లెందు పట్టణంలోని స్టేషన్‌బస్తీ, బోరింగ్‌తండాల్లో సీఐ బత్తుల సత్యనారాయణ ఆధ్వర్యంలో నాగబంది నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ చంద్రభాను మాట్లాడుతూ.. ఆన్‌లైన్ మోసాలపై, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. యువత గంజాయి, గుట్కా, మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఎస్సైలు నాగుల్‌మీర, సూర్య, సందీప్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్టీవో కార్యాలయం ఎదుట పెన్షనర్ల ధర్నా

భద్రాచలం, నవంబర్ 5: రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భద్రాచలం సబ్‌ట్రెజరీ కార్యాలయం ఎదుట ఆ సంఘం భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు బందు వెంకటేశ్వరరావు, కేఎస్ఎల్‌వీ ప్రసాద్, చల్లగుళ్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పెన్షనర్లు ధర్నా చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఏటీవో విష్ణురావు, ఎస్‌టీవో సుభద్రకు అందజేశారు. పెండింగ్‌లో ఉన్న అన్నిరకాల ఏరియర్స్ బిల్లులు చెల్లించాలని, పీఆర్‌సీ రిపోర్ట్ తెప్పించి వెంటనే పీఆర్‌సీ అమలుచేయాలని, వినతిలో పేర్కొన్నారు. ధర్నాకు టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షులు డెక్కా నర్సింహారావు, ప్రధాన కార్యదర్శి గగ్గూరి బాలకృష్ణ, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ విజయ్‌లు హాజరై మద్దతు పలికారు.

ఆర్మీ జవానుకు ఘనంగా వీడ్కోలు

భద్రాచలం, నవంబర్ 5: అస్సాంలో ఆదివారం జరిగిన ఏనుగుల దాడిలో మృతి చెందిన భద్రాచలానికి చెందిన కొంగా సాయిచందర్‌రావు(45) మృతదేహాన్ని ఆర్మీ అధికారులు మంగళవారం స్వగ్రామానికి తీసుకువచ్చారు. సాయిచందర్‌రావు మృతదేహాన్ని చూసిన కుటుంబసభ్యుల రోధనలు మిన్నంటాయి. అస్సాం ఆర్మీ యూనిట్లో నాయబ్ సుబేదార్‌గా విధులు నిర్వహిస్తున్న సాయిచందర్‌రావుపై అబ్రిబారిలో ఏనుగుల గుంపు దాడిలో కిందపడి అక్కడికక్కడే మృతిచెందాడు. సోమవారం రాత్రి మృతదేహాన్ని విమానంలో హైదరాబాద్‌కు తీసుకొచ్చి అక్కడి నుంచి మంగళవారం ఉదయం స్వగ్రామమైన భద్రాచలానికి తీసుకువచ్చి కుటుంబసభ్యులకు అప్పగించారు. సాయిచందర్‌రావుకు భార్య స్రవంతి, కుమార్తె, కుమారుడు ఉన్నారు. సాయిచందర్‌రావు అంత్యక్రియలను ఆర్మీ జవాన్లు అధికార లాంఛనాలతో చేశారు. తొలుత సాయిచందర్‌రావు భౌతికకాయంపై జాతీయ జెండాను కప్పి వీడ్కోలు పలికారు.

జిల్లాలో ఉత్తమ సొసైటీగా గుంపెన సొసైటీ

ప్రశంసాపత్రం అందుకుంటున్న సొసైటీ చైర్మన్ బోయినపల్లి సుధాకర్‌రావు

అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 5: ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ఉత్తమ సొసైటీగా అన్నపురెడ్డిపల్లి మండలంలోని గుంపెన సొసైటీ సహకార సంఘం ఎంపికైంది. రైతులకు అందించిన మెరుగైన సేవలను గుర్తించి గుం